# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!





### ధరణి పోతె రైతులు గోస పడ్తరు..

మహాముత్తారం : ధరణి పోతే రైతులు గోస పడ్తరు. మళ్లా పాత రోజులు వత్తయ్. అలాంటి గోసలు మాకు వద్దు. రైతుల భూములు భద్రంగా ఉండాలని సీఎం కేసీఆర్ ధరణి సేవలను తీసుకువచ్చిండు. దాంతో కొనుగోలు, అమ్మకాలు ఇట్టే సాగుతున్నాయి. నిమిషాల్లో కొన్న వ్యక్తి పేరు మీదకు భూమి వివరాలు ఎక్కుతున్నయి. ఎవరి పైరవీ లేకుండనె పట్టా పుస్తకం ఇంటింటికీ వస్తున్నది. ధరణిని తీసేస్తే పటేల్, పట్వారీ రోజులు వస్తాయి. అందువల్ల ధరణిని ఎళ్ల కాలం కొనసాగించాలి.

– కొండగొర్ల బుచ్చయ్య రైతు

### మళ్లా కరెంట్ కష్టాలే..

కాటారం : 3 గంటల కరెంట్‌తోటి రైతులకు మళ్లా పాత కరెంట్ కష్టాలు వచ్చినట్లె. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వడంతో రైతులు సంతోషంగా బతుకుతున్నాము. కాంగ్రెస్ హయాంలో సమయానికి కరెంట్ లేక పంటలు ఎండిపోయి, రైతులు చాలా నష్టపోయారు. గతంలో రాత్రి పూట పొలం కాడే పండుకునేటోళ్లు. కాంగ్రెస్ మళ్లీ వస్తే పాత రోజులే వస్తయ్. కాంగ్రెస్ పాలన మా కొద్దు. కేసీఆర్ సారు ఇస్తున్న 24 గంటల కరెంట్ ముద్దు. కాంగ్రెస్ గ్యారంటీలపై నమ్మకం లేదు. కర్ణాటక రైతులు పడుతున్న బాధలు మాకొద్దు. కరెంట్ కోసం పడిగాపులు కాసే ప్రభుత్వం మాకొద్దు. రేవంత్ రెడ్డికి రైతులపై అవగాహన లేదు.

–బొక్కల పోచిరెడ్డి, రైతు, కాటారం



### కాంగ్రెసోళ్లు సోయి లేకుండా మాట్లాడుతున్నరు

భూపాలపల్లి రూరల్, నవంబర్ 27 : బోరు బావులకు 10 హెచ్‌పీ మోటర్ ఎలా పెట్టుకుంటరు. ఇంత సోయి లేకుండా కాంగ్రెసోళ్లు మాట్లాడుతున్నరు. అన్ని డబ్బులు మా దగ్గర ఉంటయా? అసలు 10 హెచ్‌పీ మోటర్లకు భూగర్భజలాలు సహకరిస్తయా? వ్యవసాయంపై అవగాహన లేని వారికి పాలన అప్పగిస్తే ఇంక మా పని అయిపోయినట్లే. ఇప్పుడు సీఎం కేసీఆర్ ఇస్తున్న 24 గంటల కరెంట్‌తో పంటలు మంచిగ పండించుకుంటున్నం. గతంలో రాత్రుళ్లు పొలానికి నీళ్లు పెట్టడానికి పోయి విష పురుగుల బారీన పడేటోళ్లం. కరెంట్ ఎప్పుడు వస్తదో తెలియదు. ఎక్కువగా రాత్రిళ్లే వచ్చేది. రైతులందరూ ఒకేసారి మోటర్లు ఆన్ చేయడంతో ట్రాన్స్‌ఫార్మర్ల మీద లోడు పడి తొందరగా కాలిపోయేది. అవి రిపేరు చేయడానికి రోజులు పట్టేది. రైతులమే తీసుకుపోయి ఖర్చు పెట్టుకొని రిపేర్ చేయించుకునేటోళ్లం. కాంగ్రెస్ పార్టీ రైతులను నమ్మించి గొంతుకోసే ప్రయత్నం చేస్తున్నది.అన్నింటిని గమనిస్తున్న రైతులు బీఆర్ఎస్ పక్షానే ఉంటరు.

–ఇర్పిరెడ్డి విజయ్, కాట్రపల్లి, శాయంపేట మండలం





### 3 గంటల కరెంట్‌తో సాగు ఏట్లా జేసుడు

కృష్ణకాలనీ, నవంబర్ 27: పంటలకు 3 గంటల కరెంట్ ఇత్తె ఎవుసం ఎట్లా జేసుడో కాంగ్రెస్ నాయకులు చెప్పాలె. 60 ఏండ్లు కాంగ్రెస్ ఏలినప్పుడు కరెంట్ సక్కగ ఇవ్వక, పంటలు సక్కగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నరు. గిప్పుడు గట్ల కావాలని చూస్తున్నరు కాంగ్రెసోళ్లు. కాంగ్రెస్ పాలన చేయబట్టె మా రైతుల బతుకులు రోడ్డున పడ్డయి. మా తాతలు, తండ్రులు భూమి జాగలున్నా పేదరికంతో బతికారు. మా బతుకులు కూడా ఇట్లనే కావాలని రేవంత్‌రెడ్డి సూత్తండు. కాంగ్రెసోళ్లకు రైతులంటే ఎందుకంత చులకన? బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చినంక మా బతుకుల్లో వెలుగులు వచ్చినయ్. మా కుటుంబాలు సంతోషంగ ఉన్నయ్. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నీళ్లు, కరెంట్ కోసం అరిగోస పడేటోళ్లం. ఇప్పుడు 24 గంటల కరెంట్, పొలాల సుట్టు నీళ్లు, పండించుకున్నంత పంట. మళ్లా కాంగ్రెసోళ్లు వచ్చి 3 గంటల కరెంట్ ఇచ్చి మా కొంపలు ముంచుదామనే కదా. అది జరుగనివ్వం.. కాంగ్రెస్‌ను రానివ్వం.

– యాళ్ల రాంరెడ్డి, రైతు, జంగేడు, జయశంకర్ భూపాలపల్లి

### ధరణి తీస్తే.. దళారుల దోపిడే..

మహదేవపూర్, నవంబర్ 27 : గత కాంగ్రెస్ పాలనలో భూ రికార్డులు అస్తవ్యస్తంగా ఉండడంతో చాలా ఇబ్బంది పడేది. రికార్డులు రాత్రికి రాత్రే తారుమారయ్యేది. దళారులు హల్‌చల్ చేసేది. భూ రికార్డుల సమస్యతో ఆఫీస్‌ల చుట్టూ తిరిగేది. చేయి తడపనిదే పని కాక పోయేది. సీఎం కేసీఆర్ తీసుకచ్చిన ధరణితో మాకు సమస్యలు తీరినయ్. ఆన్‌లైన్ భూరికార్డులు భద్రంగా ఉన్నయ్. భూమిని అమ్మినా, కొన్నా రిజిస్ట్రేషన్లు సులభంగా అయితానయ్. కాంగ్రెస్ వస్తే ధరణి తీసేస్తమని అంటుండ్రు. ధరణి తీసేస్తే మళ్లా దళాలరులే రాజ్యం అయితది. పాత రెవెన్యూ విధానంతో పాత చిక్కులే వత్తయ్. ధరణితోనే రైతులకు రైతు బంధు, సంక్షేమ పథకాలు అందుతానయ్. ధరణి తీస్తే రైతులు మళ్లా ఆగం అయితరు. కాంగ్రెస్ రైతులను ఇబ్బంది పెట్టేందుకు కుట్రలు చేత్తాంది. కాంగ్రెస్‌ను తరిమికొడితనే పీడ పోతది. రైతు బాగుండాలంటే సీఎం కేసీఆర్ సారే మళ్లా రావాలి.

–మల్లెల పోచిరెడ్డి, బొమ్మాపూర్, మహదేవపూర్



# నేడు వరంగల్‌కు సీఎం కేసీఆర్

- కేఎంసీ మైదానంలో వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభ
- ఏర్పాట్లను పరిశీలించిన చీఫ్ విప్ దాస్యం, ఎమ్మెల్యే నన్నపునేని

హనుమకొండ/వరంగల్ చౌరస్తా, నవంబర్ 27 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మం గళవారం వరంగల్‌కు సీఎం కేసీఆర్ రానున్నారు. తూర్పు, వరంగల్ పశ్చిమ నియోజక వర్గాల ప్రజా ఆశీర్వాద సభకు హాజరు కానున్నారు. ములుగు రోడ్డులోని ఎల్‌బీ కళాశాలలో హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. కాగా, సభకు సంబంధించిన ఏర్పాట్లను చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, డీసీపీ బారి సోమవారం పరిశీలించారు. సు మారు 10 ఎకరాలకు పైగా ఉన్న కాకతీయ మెడికల్ కళాశాల మైదానంలో లక్ష మందికి సరిపడా సభ ఏర్పాట్లు జరుగుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం 2గంటలకు హెలికాప్టర్ ద్వారా ఎల్‌బీ కళాశాలకు చేరుకొని అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో కేఎంసీ లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి చేరుకొని సభలో మాట్లాడనున్నారు.



కేఎంసీ మైదానంలో సభావేదిక నిర్మాణ పనులు

### భారీ బందోబస్తు..

సుబేదారి : కేఎంసీ మైదానంలో మంగళవారం నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ఎన్నికల బహిరంగ సభకు వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పోలీసు బందోబస్తును కట్టుదిట్టం చేశారు. సభ ప్రాగంణంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీపీ ట్రాఫిక్ పోలీసు అధికారులను ఆదేశించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565